బహిరంగసభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

- జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట, అక్టోబర్ 5 : కొత్తకోటలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేసినందుకు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులకు జెడ్పీ చైర్మన్ వామన్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన సందర్భంగా కొత్తకోటలో ఏర్పాటు చేసిన బహిరంగసభ విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. ఎమ్మెల్యే అడిగిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పుకున్న మంత్రికి నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బహిరంగ సభకు వచ్చిన జనాన్ని చూస్తే రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎప్పుడు పిలుపునిచ్చిన ఇదే తరహాలో పెద్దఎత్తున వచ్చి విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు నాగన్నసాగర్, తిరుపతయ్య, ఖాజామైనుద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, పద్మా అయ్యన్న, రాములుయాదవ్, సంధ్యారవీందర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీను, లక్ష్మణ్‌నాయక్, కొల్లంపల్లియాదవ్ ఉన్నారు.

నేడు మండలానికి మంత్రి రాక

పెద్దమందడి, అక్టోబర్ 5 : పెద్దమందడి మండలంలోని గట్ల ఖానాపూర్, మోజర్ల ఉద్యాన కళాశాలకు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శుక్రవారం రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుయాదవ్ గురువారం ప్రకటనలో తెలిపారు. గట్ల ఖానాపూర్ గ్రామంలో యాదవ కమ్యూనిటీ హాల్ భవన ప్రారంభోత్సవానికి, ఉద్యాన కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు బతుకమ్మ చీరల పంపిణీ

ఆత్మకూరు, అక్టోబర్ 5: ఈనెల 6న ఆత్మకూరు పట్టణంలో బతుకమ్మ చీరల పంపిణీని నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ రాజు గురువారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తారన్నారు. మండలం వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే చీరలు వచ్చాయని, ఆత్మకూరు పట్టణవాసులకు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అమరచింత మండలంలో..

అమరచింత, అక్టోబర్ 5 : మండలకేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం అమరచింతకు వస్తున్నారని తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషా గురువారం ప్రకటనలో తెలిపారు. మండలానికి 9,720 చీరలు రాగా పట్టణానికి 4,040చీరలు, మండలంలోని వివిధ గ్రామాలకు 5,680 చీరలు వచ్చాయని తెలిపారు. అలాగే సొంత ఖాళీ జాగా ఉన్న పేదలకు ఇండ్లు కట్టుకునేందుకు అందజేస్తున్న గృహలక్ష్మి పథకంలో మూడు లక్షల ప్రోసీడింగ్‌లను లబ్ధిదారులకు అందజేసేందుకు, అలాగే మండలంలోని పాంరెడ్డిపల్లి శివారులోని కేజీబీవీ ఆవరణలో రూ.2.30లక్షలతో నిర్మించే అదనపు గదులకు భూమిపూజ చేసేందుకు అమరచింతకు ఎమ్మెల్యే చిట్టెం వస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నేడు సౌర్యదిన యాత్ర ర్యాలీ

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 5 : మండలకేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9గంటలకు సౌర్య దిన యాత్ర ర్యాలీని నిర్వహిస్తారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గండ్ల రాములు గురువారం ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల వీహెచ్‌పీ కార్యకర్తలు, యువకులు అధికసంఖ్యలో హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీకగా బతుకమ్మ

- మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి,అక్టోబర్ 5: తెలంగాణలో ఆడపడుచులు ఆత్మగౌరవ ప్రతీకగా బతుకమ్మను కొలుస్తారని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్లతో కలిసి బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక మహిళలకు ప్రత్యేక గుర్తింపు అందించాలని, మన సంస్కృతికి ప్రతీక జరుపుకొనే బతుకమ్మ పండుగకు కానుకగా బతుకమ్మ చీరలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, మహేశ్, రహీం, మెప్మా, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

పాన్‌గల్, అక్టోబర్ 5 : మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, తాసీల్దార్ రాంబాయి, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో మహిళలకు బతుకమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలకు పేదలకు ప్రభుత్వం చీరలను కానుకలుగా అందిస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మండలకేంద్రంలో మొత్తం 15,125 చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ, రెవెన్యూ అధికారులు తిరుపతయ్య, మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏడాది దసరా కానుకగా అందజేస్తున్న బతుకమ్మ చీరలను గురువారం గట్టుకాడిపల్లిలో సర్పంచ్ దేవేందర్ మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పండుగలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మానస, గ్రామస్తులు ఉన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట,అక్టోబర్ 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు, 22గ్రామాలకు బతుకమ్మ చీరలను గురువారం ఎంపీడీవో కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, తాసీల్దార్ బాల్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణయ్య గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా బతుకమ్మ చీరలను ప్రతిఒక్కరూ తీసుకొని బతుకమ్మ సంబురాల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, ఏపీఎం , పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో

గోపాల్‌పేట, అక్టోబర్ 5 : ఉమ్మడి మండలంలోని తాసీల్దార్ కార్యాలయాల్లో ప్రభుత్వం మహిళలకు అందించిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీలు అడ్డాకుల సంధ్య, సేనాపతి, జెడ్పీటీసీ మంద భార్గవి, బోర్ల భీమయ్య ప్రారంభించారు. బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు అందజేశారు. గోపాల్‌పేట మండలానికి 11,740 చీరలు వచ్చినట్లు తాసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. రేవల్లి మండలానికి 7,140 చీరలు వచ్చినట్లు తాసీల్దార్ లక్ష్మీదేవి తెలిపారు. అదేవిధంగా యువకులకు కేసీఆర్ స్టోర్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హుస్సేనప్ప, సుజాత వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మధుసూదన్‌రెడ్డి కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, ఎండీ ఖాజా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలకు చేరిన బతుకమ్మ చీరలు

మదనాపురం, అక్టోబర్ 5 : దసరా పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించే బతుకమ్మ చీరలు వచ్చాయని తాసీల్దార్ అబ్రహం లింకన్ తెలిపారు. మండలానికి సంబంధించి 9,000 చీరలు వచ్చాయని, మండంలోని అన్ని గ్రామాలకు చేరవేసేందుకు బుధవారం నుంచి పంపిణీ ప్రారంభించామని తెలిపారు. మదనాపురానికి 1,080 తిర్మలాయపల్లికి 700 రామన్‌పాడుకు 320, దంతనూరుకు 900, నెలివిడికి 300, నర్సింగాపురానికి 400, కొన్నూరుకు 1,300, అజ్జకొల్లుకు 1,200, దుప్పల్లికి 2,000, గోపన్‌పేట 800 మొత్తం 9,000 వేల చీరలను ఆయా గ్రామాల్లో చౌకధరల దుకాణాలకు పంపిణీ చేశామన్నారు. త్వరలోనే మహిళలకు చీరలు అందజేస్తామని తెలిపారు.

ఇందిరా కాలనీలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, వార్డుల సభ్యులు

గోపాల్‌పేటలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ భార్గవి

రేవల్లిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ భీమయ్య

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ, ఎంపీడీవో

గట్టుకాడిపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

బండపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి



దినకర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

అమరచింత, అక్టోబర్ 5 : విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ సూచించారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో పట్టణానికి చెందిన రఘు నిర్మల కుమారుడు దినకర్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, కౌన్సిలర్ లేనిన్‌తో కలిసి ఆమె యువకుడిని అభినందించి పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఏపీ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులుగౌడ్ ఉన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకుడికి సన్మానం

ఆత్మకూరు, అక్టోబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఆత్మకూరు పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన దిలీప్ ఉత్తీర్ణత సాధించి ఎంపిక య్యాడు. పేద కుటుంబం నుంచి కష్టపడి రాణించి కానిస్టేబుల్‌గా ఎంపికవ్వడంపై మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ దిలీప్‌ను ఆమె నివాసంలో శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ కూడా సన్మానించి అభినందించారు.

దిలీప్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ దంపతులు

జిల్లాస్థాయి పోటీలో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న ఎస్‌వో, సిబ్బంది

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో మండలకేంద్రంలోని కేజీబీవీ ఇంగ్లిష్ మీడియం విద్యార్థిని ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఎస్‌వో తెలిపారు. అండర్-17 విభాగంలో విద్యార్థిని శ్రావణి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై గురువారం పాఠశాల సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో ఎస్‌వో, సిబ్బంది ఉన్నారు.

నేడు మత్స్యకారులకు చేపపిల్లల పంపిణీ

పాన్‌గల్,అక్టోబర్ 5 : మండలంలోని వివిధ గ్రామాల మత్స్యకారులకు శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి రహేమాన్ గురువారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.